క్లుప్తంగా

వైభవంగా రొట్టెల పండగ



రొట్టెలు మార్చుకుంటున్న భక్తులు

ఉదయగిరి: పట్టణ సమీపంలోని పెద్ద చెరువులో రొట్టెల పండగను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రధానంగా ఆరోగ్యం, వివాహం, సంతానం, విద్య, ఉద్యోగ రొట్టెలకు డిమాండ్ ఏర్పడింది. ఈ సందర్భంగా ఫత్తర్ ఖబర్ దర్గాలో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

భక్తుల సందడి

అనుమసముద్రంపేట: నెల్లూరు రొట్టెల పండగ నేపథ్యంలో ఏఎస్‌పేటలోని దర్గాలో భక్తుల సందడి నెలకొంది. అక్కడికి వచ్చిన భక్తులు ఏఎస్‌పేటలోని దర్గాకు కూడా వస్తుండడంతో కోలాహలం నెలకొంది.

ప్రతిఒక్కరికీ పనులు కల్పించాలి

ఉదయగిరి: మండలంలో జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ పనులు కల్పించాలని ఎంపీడీఓ అప్పాజీ అన్నారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో ఉపాధి హామీ సిబ్బందితో ఆయన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పనులకు ఎక్కువ మంది కూలీలు హాజరయ్యేలా క్షేత్ర సహాయకులు, మేట్‌లు కృషి చేయాలన్నారు. సిబ్బందికి కేటాయించిన లక్ష్యాలను సాధించాలన్నారు. క్షేత్ర సహాయకులు పని ప్రదేశంలో అందుబాటులో ఉండి కూలీలకు కొలతలు కేటాయించి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. క్షేత్ర సహాయకులు, ఈసీలు పాల్గొన్నారు

శేషవాహనంపై దేవదేవేరులు

సంగం: మండలంలోని మర్రిపాడు గ్రామంలో కొలువైన చెన్నకేశవస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం రాత్రి దేవదేవరులు శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.

పండ్ల తోటల పెంపకానికి రాయితీలు

వింజమూరు(ఉదయగిరి): జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలు పెంచుకునే రైతులకు ప్రభుత్వం రాయితీ ఇస్తున్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. మండలంలోని నందిగుంటలో ఆయన మంగళవారం పర్యటించారు. గ్రామంలో కోట ఎరుకలరెడ్డి పొలంలో ఏపీడీ మృధులతో కలిసి మొక్కలు నాటారు. పండ్ల తోటల్లో అంతర్గత పంటలకు కూడా రాయితీలు ఇస్తున్నట్లు చెప్పారు. ఎంపీడీఓ కె.శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఖాజారెడ్డి, నేతలు గూడ నరసారెడ్డి, జయంత్‌రెడ్డి, వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నేతపై ఫిర్యాదు

ఆత్మకూరు: 15 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పొలాన్ని తనదంటూ టీడీపీ నేత దౌర్జన్యం చేస్తున్నారని, నాలుగు రోజుల క్రితం తన వరి పైరును ట్రాక్టర్‌తో తొక్కించి వేశాడని బాధిత మహిళ వసంత ఆత్మకూరు ఆర్డీఓ పావనికి ఆమె కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేసింది. ఆమె కథనం మేరకు.. చేజర్ల మండలం మడపల్లి పంచాయతీ దళితకాలనీకి చెందిన వసంతి సర్వే నంబరు 12-34లో రెండెకరాల పొలాన్ని సాగు చేసుకుంటూ జీవిస్తోంది. గ్రామానికి చెందిన చలమాల సుబ్బారెడ్డి అనే టీడీపీ కార్యకర్త ఆ భూమి తనదంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా సదరు సుబ్బారెడ్డికే మద్దతు పలుకుతూ తనపై కేసులు పెట్టారని, పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. యర్రగుంట పెంచలయ్య, బత్తెన కృష్ణయ్య ఉన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం

చేజర్ల(ఆత్మకూరు): చేజర్ల సచివాలయంలో ఆధార్ సేవలను మంగళవారం నుంచి ప్రారంభించినట్లు తహసీల్దార్ బి.మురళి అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ-క్రాప్ తప్పనిసరి

సోమశిల: అనంతసాగరం మండల కేంద్రంలోని 1, 2 రైతుసేవా కేంద్రాల్లో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో డీఏఓ సత్యవాణి పాల్గొని, రైతులకు పలు సూచనలు చేశారు. తప్పనిసరిగా పంట నమోదు, ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఏఓ శైలజాకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన డ్రోన్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నెల్లూరు ఏడీఏ నర్సోజీరావు, విస్తరణాధికారి కృష్ణవేణి, వీఏఏలు నాగేంద్ర, యశోద పాల్గొన్నారు.

ఫిర్యాదుపై విచారణ

కలిగిరి: కలిగిరి మండలం మల్లెతోటలోని గన్విక‌శ్రీ మెడికల్ షాపులో నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు పీహెచ్‌సీ వైద్యాధికారిణి బిజ్జం గీతారెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మెడికల్ షాపులో వైద్యం చేయమని నిర్వాహకుల వద్ద నుంచి లిఖిత పూర్వకంగా నమోదు చేసుకున్నామన్నారు.

చిల్లచెట్ల వేలం

కొండాపురం: మండలంలోని గానుగపెంట పంచాయతీ ఆదిమూర్తిపురం గ్రామ ఇరిగేషన్ చెరువులో చిల్లచెట్ల నరికివేతకు ఇరిగేషన్ ఏఈలు రమేష్, వెంకట్రావ్‌లు మంగళవారం వేలంపాట నిర్వహించారు. కొండాపురానికి చెందిన మంచాల కొండలరావు రూ.1.84 లక్షలకు వేలం దక్కించుకున్నాడు. చెరువు చైర్మన్ కాటా శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళి



ఆత్మకూరు: బస్టాండ్ సెంటర్‌లో..

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మంగళవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. కావలి, ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని మహానేతకు ఘన నివాళులర్పించారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

వింజమూరు(ఉదయగిరి): మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కాగా నెల్లూరులో ప్రసన్న ఇంటిపై జరిగిన దాడిని జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. పార్టీ మండల కన్వీనర్ రేవునూరు శ్రీనివాసరెడ్డి, పల్లాల కొండారెడ్డి, మద్దూరి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, బయ్యపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, విజయరెడ్డి, సూరం వినోద్, గణపం రమేష్‌రెడ్డి, దాతిబత్తిన అంకిరెడ్డి, వీరారెడ్డి, ఎ.శ్రీనివాసరెడ్డి, ఆనంగి రాజేష్, రొడ్డా కొండయ్య, కర్నాటి రామిరెడ్డి పాల్గొన్నారు.

- **జలదంకి:** మండల కేంద్రమైన జలదంకి బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో వైఎస్సార్ చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని కొనియాడారు. జెడ్పీటీసీ మేదరమెట్ల శివలీల, నాయకులు దేవరపల్లి రఘురామిరెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, సురె వెంకటశేషారెడ్డి, వాకా మాధవరెడ్డి, గుర్రం జగ్గయ్య, రావి ప్రసాద్‌నాయుడు, కొర్శిపాటి రామిరెడ్డి, దేవరపల్లి మధుసూదన్‌రెడ్డి, ఆతిన శ్రీనివాసులు, బొచ్చు అనిల్‌కుమార్, ఒంగోలు రాఘవేంద్ర పాల్గొన్నారు.
- **కొండాపురం:** కొండాపురంలో మండల కన్వీనర్ చిమ్మిలి రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ మండల కన్వీనర్ దావులూరి చినకొండయ్య, సర్పంచ్ దార్ల గోపి, నాయకులు బి.రవీంద్రరెడ్డి, నేరేళ్ల చంద్రయ్య, చిమ్మిలి రమేష్, కోనేటి లక్ష్మణ్, పద్మారెడ్డి, శ్రీను పాల్గొన్నారు. అలాగే కొమ్మి గ్రామంలో ఎడ్లపల్లి వెంకటరమణయ్య, మన్నం వెంకటసుబ్బయ్యల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. నాయకులు ఎరజాల మాల్యాద్రి, వాసి మాదవయ్య, మద్దెల శ్రీనివాసులు, ఖాజా రంతుల్లా, పాల్గొన్నారు. అలాగే గరిమెనపెంట ఎస్సీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో పి.చినబాబు, జి.మాల్యాద్రి, వి.నరసింహులు, తిరుపాలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌పై జనాభిమానం

దుత్తలూరు: మండలంలోని వెంకటంపేటలో స్థానిక ప్రజలు దివంగత వైఎస్సార్‌పై అభిమానంతో విరాళాలు సేకరించి ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొంతమంది వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించే కుట్ర చేశారు. ఇందులో భాగంగా విగ్రహం కుడి చేతిని కొంతమేర ధ్వంసం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో దెబ్బతిన్న భాగాన్ని గ్రామ ప్రజలే మరమ్మతులు చేయించి మహానేత జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.



వెంకటంపేటలో జయంతి వేడుకలు జరుపుకుంటున్న ప్రజలు

- **దుత్తలూరు:** దుత్తలూరులో వైఎస్సార్‌సీపీ కల్చరల్ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కండ్లగుంట వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. అలాగే క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, సర్పంచ్‌లు యనమల సుబ్బమ్మ, రామిరెడ్డి కొండారెడ్డి, నాయకులు వెంగళరెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, పెంచలప్రసాద్, దేవరపాటి సురేంద్ర, రంగయ్యనాయుడు, వెంకటేశ్వర్లు, చుండి చంద్ర, ఉదయ్, రామకృష్ణారెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.
- **కలిగిరి:** కలిగిరిలో జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక నాయకులు మూలి రాధాకృష్ణారెడ్డి, సానా శ్రీనివాసులురెడ్డి, బొర్రా మస్తాన్‌రెడ్డి, సుగ్గల శ్రీను, వేమ నారాయణ, ఖాజామైనుద్దీన్, రవి, మాల్యాద్రి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- **ఉదయగిరి రూరల్:** వెంగళరావునగర్ బస్టాండ్ సెంటర్‌లో పార్టీ నేతలు వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. సర్పంచ్ తిరుపతయ్య, మాజీ సర్పంచ్ మహమ్మద్ ఖాజా, నాయకులు దిలీప్, రఫీ, రబ్బాని, కిశోర్, అశోక్, సమీద్, లక్ష్మయ్య, అజీజ్, ఫరూక్ పాల్గొన్నారు.
- **అల్లూరు:** అల్లూరు బస్టాండ్ సెంటర్, పేటసత్రం, హరిజనవాడ, నార్త్ ఆములూరులో వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నేతలు నివాళులర్పించారు. నాయకులు నీలం సాయికుమార్, బాలకృష్ణంరాజు, బీద రమేష్, ఉస్మాన్, తాండ్ర మల్లి, రామిరెడ్డి సురేష్‌రెడ్డి, చెంతాటి కరుణాకర్, మేడా మాధవ్, రాజీ పాల్గొన్నారు.
- **సంగం:** సంగం బ్యారేజ్ వద్ద, చెక్‌పోస్టు సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నేతలు నివాళులర్పించారు. మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, నాయకులు దగుమాటి మధుసూదన్‌రెడ్డి, దేవసహాయం, సూరి మదన్‌మోహన్‌రెడ్డి, పూనేటి ఫణికుమార్‌రెడ్డి, గుండాల బాలచంద్రారెడ్డి, కూరపాటి ప్రసాద్‌రెడ్డి, డేగా మధుసూదనయ్య, జనార్దన్, బసిరెడ్డి, శంకరయ్య, కోటారెడ్డి, బాలిరెడ్డి, శివ పాల్గొన్నారు.
- **అనుమసముద్రంపేట:** ఏఎస్‌పేటలో పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు కె.రమేష్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సంధాని తదితర నాయకులతో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.
- **సోమశిల:** అనంతసాగరం మండలం అగ్రహారం గ్రామ బస్టాండ్ సెంటర్‌లో పార్టీ నేతలు అక్కలరెడ్డి నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు అన్నదానం చేశారు. పార్టీ మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, పార్టీ నేతలు శ్రీనివాసులు నాయుడు, అల్లంపాటి సుధాకర్‌రెడ్డి, బట్రెడ్డి జనార్దన్, వైఎస్సార్‌టీఏ రాష్ట్ర కార్యదర్శి మెట్టుకూరు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.
- **మర్రిపాడు:** మర్రిపాడులోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల కన్వీనర్ చెన్ను వెంటేశ్వరరెడ్డి, మాజీ కన్వీనర్లు గంగవరపు శ్రీనివాసులునాయుడు, సుబ్బిరెడ్డి, జిల్లా కార్యదర్శి చిట్టెం శ్రీనివాసులు, నాయకులు మాగంటి శ్రీనివాసులురెడ్డి, చంద్ర నారాయణస్వామి, గంగినేని బాబు, పొంగూరు సుధాకర్, హజరత్‌రెడ్డి, కాశీరెడ్డి, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.
- **సీతారామపురం:** స్థానిక బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి వైస్ ఎంపీపీ రామిశెట్టి తిరుపతయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. పార్టీ నేతలు చంద్రమౌళి, ధనార్జన్, సతీష్, ఆరేళ్ల కాశి, జైపాల్, పి.నవీన్, లక్ష్మణరావు, ఓంకారం హరి, ఆకుల శ్రీనివాసులు పాల్గొన్నారు.
- **వరికుంటపాడు:** స్థానిక బస్టాండ్ సెంటర్‌లో పార్టీ మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ నేతలు అలీఅహ్మద్, సిద్ధయ్య, జక్కం శ్రీనివాసులురెడ్డి, బి.వెంకటేశ్వరరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటరత్నం, మస్తానయ్య, చెన్నారాయుడు, మాలకొండారెడ్డి, మధు, నరసింహ, భాస్కర్‌రెడ్డి, ముసలయ్య, నాగరాజు, సిసింద్రీ పాల్గొన్నారు.
- **ఆత్మకూరు:** మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో పట్టణంలోని బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు నివాళులర్పించారు. కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్ ఖ్యాతిని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ విభాగం కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు ఎస్.ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ పి.ప్రసన్నలక్ష్మి, పార్టీ అనుబంధ సంఘాల కార్యదర్శులు, నాయకులు కొండా వెంకటేశ్వర్లు, పులిమి రమేష్‌రెడ్డి, పర్వీన్, కల్పనారెడ్డి, హేమలత, బి.రవికుమార్‌రెడ్డి, ఎస్.ప్రసాద్, బాల అంకయ్య, అంద్రా సుబ్బారెడ్డి, సయ్యద్ జమీర్, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కొప్పోలు వెంకటేశ్వర్లు, కృపాకర్, ప్రతాప్, సర్పంచ్‌లు సూరం ప్రసాద్‌రెడ్డి, సతీష్, నారాయణరెడ్డి, వార్డు నాయకులు పాల్గొన్నారు. అలాగే మహిమలూరులో రూరల్ కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు.
- **చేజర్ల (ఆత్మకూరు):** చేజర్ల గ్రామంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ బోయిళ్ల మాలకొండారెడ్డి, పార్టీ నాయకులు మాముడూరు, సుధాకర్‌రెడ్డిలు కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. నాయకులు వావిలేరు వెంకటరత్నం, మహమ్మద్‌రఫీ, నోటి సుందరరామిరెడ్డి, రఘురామిరెడ్డి, సుధీర్, పంచేటి కృష్ణవేణి పాల్గొన్నారు.
- **దగదర్తి:** తురిమెర్లలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండలాధ్యక్షుడు మహేష్‌నాయుడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఉలవపాళ్ల అరుంధతీయవాడలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ నేతలు నాయకులు అల్లం చినరమణయ్య, వెంకయ్య, అనిల్‌కుమార్‌రెడ్డి, వరుణ్‌రెడ్డి, వట్టికాళ్ల మాధవరావు, సురేంద్ర, చింతలబోయిన వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, కుడుముల వరప్రసాద్, సుబ్రహ్మణ్యం, తిరుపతయ్య, శేషయ్య పాల్గొన్నారు.



దగదర్తిలో..



సంగం బ్యారేజ్ వద్ద..



కొండాపురంలో..



జలదంకి బస్టాండ్ సెంటర్‌లో..



ఉదయగిరి రూరల్: వెంగళరావునగర్‌లో..



దుత్తలూరులో..



అల్లూరులో..



అనుమసముద్రంపేటలో..



సీతారామపురంలో..



వరికుంటపాడులో..

పేదల గుండె చప్పుడు వైఎస్సార్

- మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి (జలదంకి): తెలుగు రాష్ట్రాల్లోని పేద ప్రజల గుండె చప్పుడుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచిపోయారని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా వైఎస్సార్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, జలయజ్ఞం, 108 లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి కోట్లాది మంది హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఆయన అడుగుజాడల్లో జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా పథకాలు అందించారని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని, దీనిని సమష్టిగా ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిటి కామరాజు, నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, కుందుర్తి కామయ్య, ఇర్ల సురేష్, పరుసు మాల్యాద్రి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, జంపాని రాఘవులు, వాయిల తిరుపతి, షాహుల్ హమీద్, కృష్ణారావు, ఆత్మకూరి రాజేష్, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, అక్కిలిగుంట మాల్యాద్రి, నీలం సాయి, బీద రమేష్‌రావు పాల్గొన్నారు.



పేదలకు అన్నదానం చేస్తున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలి

- ఉదయగిరి సమన్వయకర్త రాజారెడ్డి

ఉదయగిరి: రాష్ట్రంలో దుర్మార్గపాలన నడుస్తోందని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా కూటమి పాలనకు చరమగీతం పాడి జగనన్నను సీఎం చేసుకోవాలని ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఉదయగిరిలో ఘనంగా నిర్వహించారు. ట్యాంక్ బండ్‌పై ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ వైఎస్సార్ కుటుంబం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడిందన్నారు. కూటమి పాలనలో రాష్ట్రంలో బిహార్ కంటే ఘోరంగా మారిందన్నారు. ప్రస్తుత అరాచక పాలన గురించి కార్యకర్తలు, నేతలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. జగనన్న పాలనకు, చంద్రబాబు పాలనకు ఉన్న తేడాను జనం గుర్తించాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూటమి పాలనకు బుద్ధి చెప్పాలన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాజారెడ్డి

ప్రసన్న ఇంటిపై దాడి హేయం

నెల్లూరులో ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడి హేయమని, జిల్లాలో ఎప్పుడూ ఇలాంటి సంస్కృతి లేదన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ అలీఅహ్మద్, జెడ్పీటీసీ మేదరమిట్ల శివకల్పన, పార్టీ నేతలు పాలూరి మాల్యాద్రిరెడ్డి, పల్లాల కొండారెడ్డి, నేతలు ఆర్.శ్రీనివాసరెడ్డి, డి.వాసుదేవరెడ్డి, ఎం.తిరుపతినాయుడు, రవీంద్రరెడ్డి, ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, డేగా వంశీ, సిద్ధయ్య, కె.వెంకటరెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి, గోగుల వెంగళరెడ్డి, కల్లూరు రాజారెడ్డి, గొల్లపల్లి తిరుపతి పాల్గొన్నారు.



సోమశిల: అగ్రహారంలో..



మర్రిపాడులో..



కలిగిరిలో..



వింజమూరులో..



ఆత్మకూరు: చేజర్లలో..

ప్రతి కార్యకర్తకు తోడుంటాం

- కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి (జలదంకి): కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కలసికట్టుగా పోరాడాల్సిన సమయం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కావలిలో మంగళవారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించి ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీల పేరుతో చంద్రబాబు ప్రజలను దారుణంగా మోసం చేశాడన్నారు. హామీలపై ఎవరైనా ప్రశ్నిస్తే రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలకు వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఏడాదికే చంద్రబాబు పాలనపై ప్రజలు విసుగెత్తిపోయారని, జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు వస్తున్న జనాదరణను చూసి కూటమి నాయకులు తట్టుకోలేకపోతున్నారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు అంటూ ఇంటింటికీ వస్తున్న టీడీపీ నేతలను ప్రజలు నిలదీయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిటి కామరాజు, నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి కామయ్య, ఇర్ల సురేష్, నాయబ్ రసూల్, కొండూరు శ్రీనివాసులు, నాగేశ్వరమ్మ, సాయికుమార్ పాల్గొన్నారు.



ప్లకార్డులను ప్రదర్శిస్తున్న ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నాయకులు

సమ్మెను జయప్రదం చేద్దాం

ఆత్మకూరు: సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపు మేరకు నేడు చేపట్టనున్న కార్మిక సమ్మెను అన్నివర్గాల ప్రజలు జయప్రదం చేయాలని సీఐటీయూ, రైతు సంఘం, సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఉదయం 10 గంటలకు ఆర్టీసీ డిపో వద్ద నుంచి మున్సిపల్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శివప్రసాద్, కొండమూరు హజరత్తయ్య, రాధమ్మ పాల్గొన్నారు.



అప్రమత్తంగా ఉండండి

ఆత్మకూరు: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేజర్ల పీహెచ్‌సీ డాక్టర్ మెహతాబ్ అన్నారు. డెంగీ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆమె అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు అంటు వ్యాధులు సంక్రమించే విషయాలపై అవగాహన ఉండాలన్నారు.

మండల కమిటీ ఏర్పాటు

సోమశిల: అనంతసాగరం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల మహాసభను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ పాల్గొని, మాట్లాడారు. ఆశా వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. రికార్డులు రాయడం రద్దు చేయాలని, ఒక యాప్ ద్వారానే పని చేయించాలని తెలిపారు. నేడు జరిగే సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సమ్మె నోటీస్‌ను డాక్టర్ శ్రీకాంత్‌కి అందజేశారు. అనంతరం 11 మందితో మండల కమిటీని ఏర్పాటు చేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులిగా అన్వర్‌బాషా, అధ్యక్షులుగా దానం జ్యోతి, కార్యదర్శిగా వసంత, కోశాధికారి అన్వర్ జాన్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సహాయ కార్యదర్శి కమలమ్మను ఎన్నుకున్నారు.

టీడీపీ గూండాల దాడి దారుణం

ఆత్మకూరు: మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై టీడీపీ గూండాలు దాడికి పాల్పడడం దారుణమని ఆత్మకూరు వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. పట్టణంలో మంగళవారం వైఎస్సార్ జయంతి అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. రాజకీయంగా విమర్శలు చేయడం సహజమేనని, విమర్శలకు, ప్రతి విమర్శలు చేయాలే తప్ప ఇలా ఇళ్లపై దాడులకు పాల్పడి భయభ్రాంతులకు గురిచేయడం జిల్లా చరిత్రలో లేదన్నారు. రాష్ట్రంలో బిహార్ సంస్కృతిని టీడీపీ నేతలు ప్రవేశపెడుతున్నారా అని ప్రశ్నించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ కమిటీ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు ఎస్.ప్రతాప్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, మైనార్టీ నాయకులు రహీం, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బైక్ అదుపుతప్పి..

- వ్యక్తికి తీవ్రగాయాలు

సంగం: బైక్ అదుపుతప్పి ఒకరికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని తరుణవాయి సమీపంలో నెల్లూరు- ముంబై జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఆత్మకూరు మండలం అశ్వనీపురానికి చెందిన నాయబ్ అనే వ్యక్తి బైక్‌పై వస్తుండగా తరుణవాయి సమీపంలో అదుపుతప్పి మైలురాయిని ఢీకొని పంట కాలువ పక్కన పడ్డారు. దీంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. అదేమార్గంలో వెళ్తున్న ఆత్మకూరు సీఐ గంగాధర్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. దగ్గరుండి 108 వాహనంలో నెల్లూరు వైద్యశాలకు తరలించారు. సంగం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లక్ష్యాలను సాధించాలి

ఉదయగిరి రూరల్: వైద్య సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి శివకల్పన అన్నారు. ఆమె ఉదయగిరి పాత సీహెచ్‌సీ వ్యాక్సిన్ గదిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సహాయకులతో ఆశా డే సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. సీహెచ్‌ఓ శివకుమారి, హెచ్ఈ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు చెన్నయ్య, అంకమ్మ పాల్గొన్నారు.